**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.13-03-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/152 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అజిత్‌సింగ్ నగర్ నందు గల మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియం ప్రస్తుతము అన్ని రకముల క్రీడలు మరియు ఇతర కార్యాక్రమములు చేపట్టుటకు అనువుగా లేనందుననూ, ప్రస్తుత పరిస్థితులలో అభివృద్ధిపరచుటకు నగరపాలక సంస్థలో తగిన నిధులు లేనందున సదరు స్టేడియంను డైరెక్టరు, స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి స్వాధీనపరచవలసినదిగా ఆ నియోజక వర్గపు గౌరవ ఎం.ఎల్.ఎ గారైన శ్రీ మల్లాది విష్ణువర్ధనరావు గారు కోరియున్నారు.

అందుపై నగరపాలక సంస్థ రికార్డులను పరిశీలించగా సర్వే నెం.289 (పాత సర్వే నెం.17 పార్టు) ఎల్.పి. నెం.47/74, డి.టి. మరియు సి.పి. హైదరాబాద్ వారి అనుమతి పొందిన బలహీన వర్గాల ఇండ్ల స్థలములకుగాను సేకరించినటువంటి 300 ఎకరముల లే - అవుట్ నందు ఓపెన్ స్థలము, హైస్కూలు నిర్మాణమునకు కేటాయించిన స్థలముగా యున్నది. సుమారు 41,333 చ.గ.లు స్థలములో 32,231 చ.గ.లు స్థలము స్టేడియంగా నిర్మించబడినది. మరియు మిగిలిన స్థలములో వివేకానంద మునిసిపల్ ఉన్నత పాఠశాలగా నిర్వహించబడుచున్నది.

కావున సదరు స్టేడియంను స్పోర్ట్స్ అధారటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆద్వర్యములో వారికి అప్పగించి మరియు నిర్మాణము చేసి వారి నిధులతో అభివృద్ధిపరచుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేయుచూ సదరు స్టేడియంను విజయవాడ నగరపాలక సంస్థ మరియు స్టేడియం వారు కలసి సంయుక్తముగా నిర్వహించు విషయములో విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారిని ఎక్స్-అఫీషియో వైస్ - చైర్మన్‌గా నియమించటకుగాను కార్పోరేషన్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. నెం.జి1-161977/2012)

2/153 - విజయవాడ నగర పరిధిలోని APIIC కాలనీ, జవహర్ ఆటోనగర్ నందలి పూర్వపు ఎల్.పి. నెం.49/84 మరియు దరిమిల మార్పు చేయబడిన ఎల్.పి. నెం.28/86 లేఅవుట్ ప్లాను నందలి లేఅవుట్ ఖాళీ స్థలము నందు గజముల 3,425.23 చ.గ. స్థలమును Regional Centre for A.P. Judicial Academy స్థాపించుటకుగాను కోరుచూ వ్రాయబడిన శ్రీయుత జిల్లా జడ్జి, కృష్ణా వారి ది.13-2-2013 మరియు 5-3-2013ల నాటి లేఖలను చదవడమైనది. సదరు లేఖలందు శ్రీయుత జిల్లా జడ్జి వారు పై పేర్కొనిన జ్యుడిషియల్ సెంటర్ అకాడమి ఏర్పాటు చేయుటకు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు స్థల సేకరణకు సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించినందున సదరు స్థలమును ముందస్తు స్వాధీనము కోరియున్నారు. సదరు స్థలము లేఅవుట్ ఓపెన్ స్పేస్ అయి వున్నందున G.O.Ms.No.72 MA., Dt.20-2-2002 ప్రకారము యితర వినియోగాలకు కేటాయించే అవకాశం లేనందున సదరు విషయమును ప్రభుత్వ నిర్ణయమ్ముకై పంపవలసినదిగాను అందు మీదట ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో సదరు కేటాయింపు విషయమై తదుపరి చర్యలు తీసుకొనెదరని తెలియచేసియున్నారు.

యిదే విషయమై ది. 25-2-2013 నాటి ప్రెసిడెంట్, Jawahar Autonagar Housing Complex Occupants Welfare Association వారి లేఖను పరిశీలనార్ధము ఉంచడమైనది.

సదరు లేఖ నందు గౌరవ హైకోర్టు వారి WP.No.10490/2008, Hon'ble Addl. Senior Civil Judge Court వారి OS.No.452/01 నందలి ఉత్తర్వులు మరియు G.O.Ms.No.72 MA., dt.20-2-02 నందలి విషయములను పేర్కొనుచూ సదరు APIIC Colony నందలి open space నందు పార్కును అభివృద్ధిపరచవలసినదిగాను యితర వినియోగాలకు కేటాయించవలదని కోరిన అర్జీను చదవడమైనది.

గతములో వైస్ చైర్మన్, విజిటియం ఉడా వారిచే మంజూరు కాబడిన ఎల్.పి.నెం: 2/84, సవరించిన ఎల్.పి.నెం: 49/84లో ఈ స్థలము "Site Required for High School as per Master Plan of Vijayawada City" గా Earmark చేయబడినది మరియు వైస్-చైర్మన్, వి.జి.టి.యం. ఉడా వారిచే మరలా సవరించిన ఎల్.పి.నెం: 28/86లో కూడా పై స్థలము "Space Reserved for High School as per Master Plan of Vijayawada City" గా Earmark

చేయబడినది. సదరు మాస్టరు ప్లాను 1969 సంవత్సరము, తిరిగి మరలా 2006 సంవత్సరములో ప్రభుత్వము వారిచే ఆమోదము పొందియున్నది.

యీ విషయమై APIIC Colony, Jawahar Autonagar నందలి layout No.49/84 revised layout No.28/86 లలో దాదాపు 2.03 ఎకరముల ఖాళీ స్థలము కలదని అందులో 1500 చ.గ. స్థలము యిప్పటికే A.P. Pollution Control Board వారి ప్రాంతీయ పరిశోధనాలయం స్థాపించుటకుగాను ప్రతిపాదించిన మీదట ప్రభుత్వము వారికి తగు నిర్ణయము కొరకు పంపడమైనదని, సదరు విషయము యింకనూ పెండింగులోనే కలదని మరియు సదరు ఖాళీ స్థలమును detailed survey చేయగా పడమర భాగములో ఒక వెర్మి కంపోస్టు ప్లాంట్ షెడ్ నిర్మించబడినదని, ఒక ప్రైమరీ స్కూలు 1981 సంవత్సరము నుండి నిర్వహించబడుచున్నదని తెలియచేయుచూ సదరు ప్లాను స్కెచ్ నకలును పరిశీలనార్ధము ఉంచడమైనది.

శ్రీయుత జిల్లా జడ్జి వారి 13-2-13 నాటి లేఖలో సదరు స్థలము కేటాయింపు విషయమై G.O.No.72 MA., dt.20-2-02 ప్రకారము యితర అవసరాలకు కేటాయించే అవకాశము లేనందున సదరు విషయమై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు రాష్ట్ర ప్రభుత్వము వారిచే చర్చించి, తగిన సడలింపులు తెచ్చుకొను నిమిత్తము ప్రభుత్వము వారికి వారి స్థల కేటాయింపు ప్రతిపాదనలను పంపవలసినదిగా కోరినందున Master Plan ననుసరించి, లేఅవుటుల నందు గల ఓపెన్ స్పేసులను కేటాయించు విషయములో సుప్రీమ్ కోర్టు మరియు హైకోర్టు తీర్పులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము వారి అనుమతి కోరుటకుగాను కార్పోరేషన్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.G2-103532/2013)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.26-03-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/154 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల విద్యాధరపురం నందలి మినీ స్టేడియం నిర్మాణము చేయు విషయములో జిల్లా కలెక్టరు & ఛైర్మన్ మరియు జిల్లా స్పోర్ట్సు అథారిటీ, కృష్ణా వారి నెంబరు: SAK/1152/2012, తేది: 14-03-2013న గల రేఖ నందు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ఇందిరమ్మ బాట కార్యక్రమములో భాగముగా అనుమతి ఇచ్చిన విషయమును సి.యం. పేషీ నెం.D.S.A.K./1152/2012, తేది: 14-03-2013 తెలియపరచుచూ సదరు స్టేడియం నిర్మాణమునకు సంబంధించి సమగ్ర నివేదిక అందజేయవలసినదిగా కోరియున్నారు.

ఈ విషయమై లేబరు డిపార్టుమెంటు వారికి చెందిన సర్వే నెంబరు-28, విద్యాధరపురంలో గల ఎ.10.80 స్థలమును మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగము వారికి స్టేడియం నిర్మాణము చేయు విషయమై జి.ఓ.యం.యస్. నెం.114, తేది: 22-02-2013 నందు బదలాయించుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

సర్వే నెంబరు-28 నందు విద్యాధరపురం నందలి ఎ.10.80ల స్థలమును స్టేడియం నిర్మాణము చేయుటకుగాను స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) వారికి బదిలీ చేయుటకు నగరపాలక సంస్థకు ఎటువంటి అభ్యంతరములు లేవనియూ, పై విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను కార్పోరేషన్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-12026/91)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.13-03-2013 మరియు ది.26-03-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి

## ది.13-03-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/152 - ఆఫీసు సూచన ఆమోదించటమైనది.

2/153 - ఆఫీసు సూచన ఆమోదించటమైనది.

## ది.26-03-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానము

3/154 - ఆమోదించటమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా.బుద్ధ ప్రకాష్ యం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.